
A.S.MURTY
మనోహరన్

ఆఫీసునుంచి అలసిపోయి వచ్చిన కరుణాకరం బల్లమీది ఉత్తరం తీసి చదువుకున్నాడు. పడక్కుర్చీలో దిగులుగా కూర్చున్న అతని మొహంలో రంగునీడలు కమ్ముకున్నాయి.

శ్రీ వారికి :

శ్రీవాణి నమస్కరించి వ్రాయునది. నేను బాబు కులాసాగా ఉన్నాము. మీరు వ్రాసిన ఉత్తరంతోపాటు పంపిన అప్లికేషన్ ఫారమ్ అందింది. అమ్మకి నాన్నగారికి ఈ పరిస్థితుల్లో నేను చదవటం ఇష్టం లేదు. వేళ తిరగని బాలింత రాలివి కాలేజీకి ఎల్లా వెళతావు అని అడుగుతున్నారు. నాక్కూడా నిజమే అనిపిస్తోంది. అందుకని ఆ ఫారం పూర్తిచేసి పంపటం లేదు. మీరు అన్యథా భావించరని తలుస్తాను. బాబుని చూడటానికి మీరు వెంటనే రండి. ఆఫీసరు శలవు ఇవ్వలేదని నాకు చెప్పరని తలుస్తాను. పూజ్యులైన అత్తయ్యకి మామయ్యగారికి నమస్కారములు.

ఇట్లు మీ సేవలో ఆనందం
అనుభవించే
మీ శ్రీవాణి.

కరుణాకరం శ్రీవాణిని పెళ్లి చేసుకోటం బంధువర్గంలో ఎవ్వరికీ ఇష్టం లేదు. వెంకటామయ్యగారూ సుందరమ్మగారూ అబ్బాయిష్టం అని నిమ్మకి నీరెత్తినట్లు ఊరుకున్నారు. ఎన్ని సంబంధాలు చూసినా వచ్చని కరుణాకరం విసుగెత్తి అసలు ఆ ప్రసక్తే మానుకున్నాడు. అదిగో సరిగ్గా అటువంటి సమయం కరుణాకరం ఏదో ఆఫీసు పనిమీద రాజమండ్రి వెళ్లటం తటస్థించింది.

దరిమిలాను సుందరమ్మగారి పినతమ్ముడు రామచంద్రంగారు కరుణాకరంకి చాలా యాదృచ్ఛికంగా వరదరావు హోటల్ దగ్గర కనబడటం, ఎంతో ఆప్యాయతతో పలకరించటం, ఆయన కనబర్చిన అవ్యాజ ప్రేమానురాగాలకి కరుణాకరం గుమ్మైపోవటం, పిలిచిందే తడవుగా వారింటి కితడు భోజనాని కెళ్లటం, అక్కడ వారి పెద్దమ్మాయి బంతిపువ్వులాంటి శ్రీవాణిని చూడటం వెంటనే ప్రేమించటం నిముషాలమీద జరిగిపోయాయి. రాజమండ్రీలో ఏదో తమాషా ఉంది. అక్కడ తాడేపల్లి లెక్కున్నోళ్లు నా వీరి కలో చాలామంది అత్తవారివూరు అదేను.

ఖంగారుగా భోజనం చేస్తూ శ్రీవాణిని నఖశిఖ పర్యంతం తీక్షణమైన ఎక్స్ రే కళ్లతో చూసాడు కరుణాకరం. నిజం చెప్పాలంటే అతని ప్రాణానికి ఈ రకం పెళ్లిచూపులు ఎంతో హాయిగా ఉన్నాయి. రాజ్యలక్ష్మమ్మగారు ఏం వడ్డిస్తున్నారో కూడా అతను పెద్దగా పట్టించుకోలేదు. చేతులు కడుక్కున్న తరువాత 'అమ్మలూ అబ్బాయికి వక్కపొడియ్యమ్మా' అన్న రామచంద్రంగారి గావు కేకతో కరుణాకరం శ్రీవాణి ఈ లోకంలోకి వచ్చారు. 'ఇదిగో వక్కపొడి. తీసుకోండి. నాన్నగారు మిమ్మల్ని పిలుస్తున్నారు.' ఇలా పొడి ముక్కల్తో ముక్తసరిగా తేల్చేస్తున్న శ్రీవాణితో చనువుగా ఎల్లా మాట్లాడాలో అతనికి ఏ పట్టాన అంతు పట్టలేదు. కాసేపటికి పరిస్థితిలో కొంత మార్పు కనబడింది. వైద్యుడూ పాలే చెప్పాడు. రోగీ పాలే కోరాడు. అన్నట్లయింది. 'తమ్ముడూ. ఇతను నీకు బావ అవుతాడు. ఏదో మన కుటుంబాలమధ్య మనస్పర్థలొచ్చి రాకపోకలు లేక చుట్టరికాలు మర్చిపోయాము గానీ లేకపోతే ఎంతో కావల్సిన వాళ్లం' అన్నారు రామచంద్రంగారు.

అయస్కాంతం ఇనపముక్కని ఆకర్షిస్తోంది. ఇన్స్పెక్షన్ తాలూకు పని ముగించుకొని కరుణాకరం సాయంత్రం లాడ్జి కెళ్లకుండా తిన్నగా ఆఫీసునుంచీ రామచంద్రం గారింటి కెళ్లాడు. సినిమాకి బయలుదేరుతున్న హడావుడిలో ఉన్నారు ఆడపిల్లలిద్దరూను. రామచంద్రంలాంటి బీద బడిపంతులికి జీతం రాకపోయినా ఆయన వృత్తిమీద చదువుల తల్లిమీద ఆయనకు అపారమైన గౌరవం ఉండటంవల్ల కాబోలు పెద్దదాని పేరు శ్రీవాణి, రెండోపిల్ల శారద.

'మీరుకూడా సినిమాకి రాకూడదూ' చాలా తమాషాగా అడిగింది శ్రీవాణి. అందులో మీరు రాందే మేం సినిమాకు వెళ్లం అన్న అర్థం కొట్టొచ్చినట్లు స్ఫురించింది కరుణాకరానికి. శ్రీవాణి కొంచెం చలాకీగా ఉన్నట్లు కనబడినా నిజానికి ఉత్త అమాయకురాలు. అలా అని తెల్లనివన్నీ పాలూ నల్లనివన్నీ నీళ్లు అనుకునేటంత బండమొద్దు మాత్రం కాదు. శారద సుభావంగా మాట్లాడినా చాలా గడుసరి. మానసిక రీతుల్లో ఇంత వైవిధ్యం ఉన్నట్లే ముఖ కవళికల్లో కూడా ఇద్దరికి పోలికే లేదు. శ్రీవాణిది అచ్చం తండ్రిపోలిక. శారద రాజ్యలక్ష్మమ్మగారి ముక్కులోనుంచి ఊడిపడ్డట్టు వుంటుంది. 'ఆలోచించుకునే చెప్పండి తొందరేం లేదు' అంది శారద. దూరంనుంచీ సంభాషణ వింటున్న రాజ్యలక్ష్మమ్మగారు 'పోనీ వెళ్లండి నాయినా సరదాగా, వచ్చేటప్పుడు తోడుగా కూడా ఉంటావు' అని వంటింటి వేపు వెళ్లిపోయింది చాలా డ్రమెటిక్‌గా.

ఆట సరిగ్గా ఒన్‌కార్డ్‌షోలో వున్నప్పుడు సరిగ్గా మిడిల్‌కార్డ్, జోకర్ వస్తే రమ్మీ ఆటగాడికి ఎంత సంతోషంగా ఉంటుందో అంతకి రెట్టింపు ఉత్సాహం కరుణాకరం కళ్లల్లో ఒక్కసారి మెరిసింది. ఆడపిల్లలతో సినిమాకెళ్లటం కతను సరదా పడతాడని కాదు. కానీ అదొక గమ్మత్తైన అనుభవం. ఇందులో ఒక వుపయోగం కూడా లేకపోలేదు. సినిమా బాగుండక పోయినా మనకేం ఫరవాలేదు. కరుణాకరానికి ఎంతో భారం తగ్గినట్లయింది. ఈ సమస్య ఇంత తొందరగా పరిష్కారం అవుతుందని అతను వూహించలేదు. సినిమాకి వెళ్తున్నప్పుడూ వస్తున్నప్పుడూ — ఇంటర్వెల్‌లోనూ కరుణాకరం చాలా విషయాలు తెలుసుకొన్నాడు. శ్రీవాణి బి.యస్సీ ఫైనలియర్ చదువుతోందిట. అక్క చదువుకోసం తన చదువు ప్రస్తుతానికి వాయిదా వేసింది శారద. వీళ్ల చదువులకి రామచంద్రంగారు నానా కష్టాలు పడ్డమాట వాస్తవమే కానీ ఆ సంగతి ఈ ఆడపిల్లలు బయిటికనలేను. తరవాత ఏం చేసాడు? కరుణాకరం తేలిపోయాడు. 'వుద్యోగం చేస్తాను. మా నాన్నగారిని అమ్మని కొన్నాళ్లైనా సుఖపెట్టాలి బాబూ' అనేసింది చటుక్కున శ్రీవాణి. 'ఏం, పెళ్లి చేసుకోవచ్చుగా? అల్లా అయితే వాళ్లూ సంతోషిస్తారుగా' అన్నాడు పెద్ద అదేదో చాలా కీలకమైన ప్రత్యామ్నాయ ఉపాయం [illegible] వెళ్లొద్దు బాబూ

ప్రీడం ' ఉండదండీ. చదువుకోటానికి వీలుండదు. చదువున్నా ఉద్యోగాలు చెయ్యటానికి చాలామంది భర్తలు ఒప్పుకోరు. మనం అలాంటి వాళ్లని ఎంత మందిని చూడటంలేదూ. కదే శారదా' శారదకూడా అవునన్నట్టు తలకాయూపింది. తరవాత సంభాషణ ఎలా పెంచాలో బోధపడలేదు కరుణాకరానికి.

ఏవో పిచ్చాపాటీ కబుర్లు మాట్లాడుతుంటే వాళ్లు బుద్ధదేవుడిలా వింటూ కూర్చున్నాడు. ఒకవిధమైన ఆకర్షణ శ్రీవాణిలో కనిపించింది కరుణాకరానికి. అంతే అప్పుడే శ్రీవాణిని పెళ్లి చేసుకోవాలని విశ్చయించుకున్నాడు. మర్నాడు గోదావరి గట్టుకి షికారుకెళ్లి నప్పుడు ఆముక్క కాస్త శ్రీవాణికి చెప్పేశాడు కరుణాకరం ఉండబట్టలేక. దూరంగా ఉన్న పడవలకేసి, ఆకుపచ్చటి కొబ్బరి చెట్ల గుంపులోకి తదేకంగా చూస్తున్న శ్రీవాణి వులిక్కిపడింది. 'మేం బీద వాళ్లం...మాతో మీకు కుదరదు. మా నాన్న కట్నాలివ్వలేకేకదా మాకు ఇంత కాలం పెళ్లిళ్లు చెయ్యకుండా కూర్చోబెట్టుకుంది. పెళ్లి చేసుకొని మా నాన్ని మేం పోతే వీళ్ళగతేమిటి. అందుకని నేను ఇప్పుడప్పుడే ఆ విషయం ఆలోచించదల్చుకోలేదు. ట్రైనింగయి కొన్నాళ్లు ఏదేనా ఉద్యోగంచేసి నాన్నకి కొంచం బర్డెన్ తగ్గించాలనుంది. విన్నాళ్లనుంచో

# చిక్కుపడిన...

భారంగా దాచుకున్న మాటల్ని ఏవరో ఆత్మీయులకు చెప్పుకున్నట్లు చెప్పింది శ్రీవాణి. కళ్లంబట నీళ్లు తిరిగాయి. ముక్కుకొన ఎర్రబడింది. 'పెళ్లి చేసుకున్నా చదువుకోవచ్చు. ఉద్యోగం చెయ్యచ్చు అంటే.' సూటిగా కళ్లల్లోకి చూస్తూ ప్రశ్నించాడు కరుణాకరం.

'ఎవరంటారండీ మీ పిచ్చిగానీ. అందులోనూ ఈ రోజుల్లో అబ్బాయిలా' చాలా హేళనగా మాట్లాడి నవ్వుతున్న శ్రీవాణి ఆగిపోయింది. 'నేనంటాను. ఇంకోమాట. నాకు కట్నంకూడా అక్కర లేదు. నాకు నచ్చిన భార్య కావాలి. ఆమె రూపవతి కానక్కరలేదు. విద్యావతి, గుణవతి అయితే చాలు. నాక్కావల్సింది నా మనస్సులో మమతగా, నాలో కలిసిపోయి, నన్నర్థం చేసుకొని అత్తమామల్ని స్వంత తల్లిదండ్రులుగా చూసుకొనే స్త్రీ. మిగతా విషయాలు అంత ముఖ్యమైనవి కావు.' 'మీ రెక్కువ ఆశ పడుతున్నారేమో అనిపిస్తూంది. అలాంటి వాళ్లు దొరకటం జరగని పనికాదు కానీ కష్టం అనుకుంటాను' అతని మాటలకి అడ్డువచ్చి చెప్పింది శ్రీవాణి. 'ఎందుకు దొరకరు. నువ్వున్నావుగా. నాకిష్టమయి, మీవాళ్ల కభ్యంతరం లేక పోతే నేను ఈ క్షణం సిద్ధంగా ఉన్నాను' ఆవేశంతో అనేశాడు కరుణాకరం.


'నాన్నగార్ని అడగండి. అవి నేను విశ్చయించుకునే సంగతులు కావను కుంటాను. కానీ ఒక్క షరతుంది. నేను పెళ్లయినాకూడా చదువుకుంటాను. బీ. యీడీ గనీ, ఎం. ఎస్సీ గానీ చెయ్యాలనుంది. నేను చదువుకోటానికి ఉద్యోగం చెయ్యటానికి మీకేం అభ్యంతరం ఉండకూడదు.'

మధ్యతరగతి వ్యక్తిగా వెనుక ఏమీ ఆస్తి పాస్తి లేని 'సాధారణ మానవుడిగా భార్య చదివి ఉద్యోగంచేసినా ఏమీ అభ్యంతరం లేని ఆధునిక భావాలుకల యువకుడిగా కరుణాకరం వెంటనే సరే అన్నాడు.

దరిమిలా కరుణాకరం చాలా అవస్థపడ్డాడు. తనపెళ్లి తను కుదుర్చుకోటానికి. తల్లినీ తండ్రినీ ఒప్పించటం కొంచెం కష్టమయింది. 'కట్నం రావటల్లేదని' సుందరమ్మగారు గొణిగితే 'కట్నంతెచ్చిన కోడలు కొమ్మెక్కి కూచుంటే ఏం చేస్తావ్' అన్నాడు. 'నెయ్యానికీ, వియ్యానికీ సమఉజ్జీ ఉండాలంటే' వెంకట్రామయ్యగార్ని ఆర్గ్యుమెంటులో పెట్టి వోడించాడు. 'తాహతు అనేది మనం ఎలా కొలుస్తాం. అది రెలెటివ్. మనకంటే ఒక మెట్టు కింది వాళ్లని చేసుకోటమే మంచిది. అణిగి మణిగి వుంటారు' అనే పెద్ద ఆశని భూతద్దంలోంచి చూపించాడు. 'పైగా పిల్ల బాగానే ఉంటుంది. చదువుకుంది. బుద్ధిమంతురాలు.' అని ఇదర్ని మురిపించాడు.

'నేను ఈ పిల్లనే చేసుకుంటాను. లేకపోతే అసలు పెళ్లే చేసుకోను' అనే మాట కరుణాకరం నోటిగుండా రాకుండా పరిస్థితి చెయ్యిదాటి పోకుండా పాపం ఆ ముసలాళ్లిద్దరూ పెళ్లికి ఒప్పుకున్నారు. అక్కడ పరిస్థితి ఇంకో తరహాగా ఉంది. రామచంద్రంగారూ, రాజ్యలక్ష్మమ్మగారూ అయాచితంగా పెళ్లికొడుకు అందునా రత్నంలాంటి కుర్రాడు దొరికినందుకు తమ హృదయాలలోతుల్లో ఎంతో సంతోషించినా ఆ ఆనందం బయటికి కనబరిస్తే అవతల వాళ్లకి లోకువై పోతామని కాబోలు లేనిపోని భేషజం కావాలని ప్రదర్శించారు.

ఫ్రెండ్! నాకు ఈదడం వచ్చేసింది రోయ్!!



## చిక్కుపడిన ...

'వెంటనే ఏర్పాట్లు చేయించండి' అని వెంకట్రామయ్యగారు వ్రాసిన ఉత్తరానికి 'అంత తొందర్లో మేం చెయ్యలేం' పైగా పిల్లకి పరీక్షలొస్తున్నాయి. కాస్త వెనకా ముందు డబ్బు దస్కం చూసుకోకుండా తొందర పెడితే ఎలా' అంటూ తిరుగు టపాలో జాబు రాశారు రామచంద్రం రు.

కరుణాకరం ఏమైనా అనుకుంటాడని వెంకట్రామయ్యగారూ భార్యాగొంతు దాకా వచ్చిన కోపాన్ని గొంతులోనే కుక్కుకుని, కక్కలేక మింగలేక అన్నిటికీ ఒప్పుకున్నారు. తీరా పెళ్లిలో మగపెళ్లి వారికివ్వవలసిన గౌరవం కొంచెంకూడా ఇవ్వలేదనే మనస్తాపం వారి తడిబారిన కళ్లల్లో స్పష్టంగా కనబడింది.

తాకలిపస్తే వరికే కాదు లోకువ. యువకుల విషయం అంతేనని రుజువైంది. ఇంకా కొంతలో కొంత నయం. పెళ్లికొడుకు ఇంత ఇదిగా తొందర పడుతున్నాడు అసలు ఇతని కేదైనా లోపం ఉందేమో అనే అనుమానం రామచంద్రం దంపతులకు రాలేదు.

శ్రీవాణి పరీక్షలయ్యాయి. పెళ్లి అయిందనిపించారు. ఎంత రసాభాసు జరగాలో అంతా జరిగింది. సునాయాసంగా మంచి ఛాన్సు కొట్టేశాడు రామచంద్రం అనే కుళ్లుకొద్దీ ఆయనవైపు వాళ్లెవరూ రాలేదు. మంచిమంచి సంబంధాలు చెపితే పెడచెవినిబెట్టి కుర్రకుంక చెప్పినట్లల్లా ఆడాడు అని ఇటు వెంకట్రామయ్యగారి వేపువాళ్లు పూర్తిగా బాయికాట్ చేశారు.

వేసవికాలంలో ఆకస్మికంగా వచ్చిన గాలివాన కూడా కరుణాకరాన్ని పూర్తిగా నిరుత్సాహపరచింది. స్నేహితులు ఎవరూ కూడా కన్నెత్తి చూడలేదు. ఇంత ఎడారిలోనూ ఒకే ఒక ఒయాసిస్సు శారద. మామయ్యగారూ, అత్తయ్యగారూ అంటూ వాటికట్టుకు తిరిగింది పిల్లని. పెళ్లి పందిరిలో శారద లేకపోతే కాఫీ గ్లాసు కూడా గాడి పొయ్యి దగ్గర్నుంచి పెళ్లికొడుకే తెచ్చుకోవాల్సి వచ్చేది.

రామచంద్రం దంపతులు పిల్ల వెళ్లిపోతుంటే ఏడ్చిన ఏడుపు కల్లబొల్లి ఏడుపని పైకి తెలిసిపోయింది. 'ఎంత సర్కారెక్స్‌ప్రెస్ ఎక్కితే నాలుగ్గంటల్లో గుంటూరు' అని పైకే అనేసింది రాజ్యలక్ష్మమ్మగారు పక్కనున్న అమ్మలక్కలతో. ఏ మాట కామాటే చెప్పుకోవాలి. నిజంగా బాధపడింది శారద ఒక్కత్తేను. ముస్తాబవుతూ ఏం మాట్లాడలేక పోయింది. మాట్లాడినప్పుడల్లా దుఃఖం పెల్లుబికి వచ్చింది ఆ పిల్లకి.


రిక్షా ఎక్కుతుంటే 'బావా. చెమ్కీ దండలు మర్చిపోయారు. చిక్కుపడిపోయాయి. హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టుకోండి. పెళ్లిలో మార్చుకునే చెమ్కీ దండలు ఒకరి మనస్సు ఒకరం అర్థం చేసుకోటానికి ప్రతీకలు. చిక్కుపడితే తీసుకునే బాధ్యత మీదే. ఇంకోళ్లు తియ్యటం బాగుండదు' అంది శారద.

వాణి అందుతో కళ్లు వత్తుకుంటున్న శారదలో పెద్ద పెద్ద తత్వవేత్తలు దర్శనమిచ్చారు కరుణాకరానికి. సావగా శారద అన్న ఈ మాటలో ఎన్నో క్రొత్త విషయాలు అర్థం అయ్యాయి అతనికి. సమాధానం ఏం చెప్పాలో తోచక నవ్వి వూరుకున్నాడు.

వర్షం కురిసి వెలిసినట్లయింది. గుంటూరు వచ్చాక అందరూ ప్రశాంతిగా వూపిరి పీల్చుకున్నారు. పరిస్థితి సుందరమ్మగారు అనుకున్నంత నిరాశాపూరితంగా లేకపోటం ఒక సుగుణం. శ్రీవాణి అందరితోనూ కలిసిపోయింది. అన్ని పనులూ చక చకా చేసుకుపోతూంది. ముసలాళ్లిద్దరికీ కోపం తగ్గిపోయి అమ్మాయి బంగారు తల్లిరా అన్నారు.

సాయంత్రం పేపరు తీసుకొని హడావిడిగా వచ్చిన కరుణాకరం, 'నెంబరెంత' అని అడిగాడు. తీరిగ్గా రేడియో వింటూ, కథల పుస్తకం చదువుతున్న శ్రీవాణి ఉలిక్కిపడింది. పేపరు చేతిలోంచి లాక్కుని చూసింది. కెమిస్ట్రీలో తప్పింది. 'పేపరు కష్టంగా ఉందండి. మా క్లాసులో చాలా మంది తప్పారు' అంది చాలా కాజువల్‌గా. కరుణాకరం మాత్రం ఏమంటాడు. అతని ప్లాన్స్ అన్నీ అప్‌సెట్ అయ్యాయి. బి.ఈడీలో చేర్పిద్దాం అనుకున్నవాడు సెప్టెంబరు పరీక్షకి డబ్బు కట్టి వచ్చాడు.

పరీక్షలు! శ్రీవాణి కాలేజీలో చేరితే ఎల్లా ఉండేదో! ఖాళీగా ఇంట్లోవుండటం వల్ల పరిస్థితి ఇంకోదారి పట్టింది. కెమిస్ట్రీ థీరీ పేపరు కెళ్లబోతూ 'వికారంగా వుంది. కళ్లు తిరుగుతున్నాయి' అని భళ్లున డోక్కుంది శ్రీవాణి. నిజం చెప్పొద్దూ కరుణాకరానికి చిర్రెత్తుకొచ్చింది. 'పోన్లేరా మాయదారి పరీక్ష ఈ ఏడు కాకపోతే మళ్లా నాటికవుతుంది. ఎందుకు దాన్ని ఇబ్బంది పెడతావు. కోడలుపిల్ల ఇప్పుడు వట్టి మనిషి కూడా కాదు' అంది నవ్వుతూ సుందరమ్మగారు. పడక్కుర్చీలో పేపరులో తల




దూర్చిన వెంకట్రామయ్యగారు గర్వంగా
నవ్వుకొని వెండిమీసాలు దువ్వుకున్నారు
తాతయ్యా నవ్వుతున్నానన్న సంతోషంలో.
తను చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్న
శ్రీవాణి పరీక్షసంగతి అందరూ ఇంత
తేలిగ్గా తీసుకుంటున్నారేమో అనే సమస్య
కరుణాకరం మనస్సుని ఆవరించేసింది.

అసలు విషయం తెలిసాక కరుణాకరం
లోపల సంతోషించినా పయికి బింకం
గానే ఉన్నాడు. ఎల్లాగో ధైర్యం చెప్పి
పరీక్షకి పంపించాడు. పరీక్ష పాసయినా
ఈ పురుడు అడ్డంరావటం తోనూ, తర
వాత వచ్చి బాలింతరాలని అన్ని అవాం
తరాలూ కాలేజీలో జేరటాని కడ్డు
వచ్చాయి. పైపెచ్చు పురిటికెళ్ళిన
శ్రీవాణికి ప్రక్కనున్న ఆశమ్మా
బూశమ్మా పిరికిమందు పోసేసారు
'బాలింతరాలికి నీరసంగా ఉంటుంది
నడుము కట్టుండాలి మూణ్ణెల్లదాకా.
కాళ్ళకి తడి, నెత్తికి ఎండా, చెవలకి
గాలి తగలకూడదు. ముప్పొద్దులా
మప్లరు కట్టుకొని చెవుల్లో దూది
పెట్టుకోవాలి. ఇవన్నీ ఇలా ఉండగ
ఏం ఏలు బియ్యేడీలు ఎల్లా చదువు
లాస్ తగుదునమ్మా అని నెలల గుడ్డుని
ఇంట్లో వదిలేసి' అని దబాయించేడి
గారు. అదీ కారణం కరుణాకరాని కిచ్చి
చెప్పిన ఉత్తరానికి. ఇంతకొండ ఉంది
ఈ వృత్తాంతం వెనకాల.

రైల్లో కూర్చున్న కరుణాకరం ప్రక్క
నెళ్ళిపోతున్న ప్రకృతి దృశ్యాలు చూడటం
లేదు. సిగరెట్టుమీద సిగరెట్టు కాలుస్తూ
అతను ఆలోచిస్తున్నదల్లా వాళ్ళని
ఎల్లా సమాధాన పరిచి శ్రీవాణిని, పిల్ల
వాడినీ తీసుకురావాలా అని. కాలేజీలో
చేర్పించాలని కారణం చెపితే తనింక
అక్కడ వుండలేడు. కలకత్తా కాళికలా
మీదపడి పోతుంది రాజ్యలక్ష్మమ్మగారు.
ధైర్యంగా ఎదిరించి సాధించే ధైర్యం
అతనికి లేదు. అందునా ఆవిడతోనా.

శ్రీవాణి స్ట్రాటజీ ఏమిటో బ్రహ్మకి
కూడా అంతుపట్టదు. ఒళ్ళి అల్లుడి
మీద అంత అరుస్తున్నా ఏం మాట్లా
డదు. పైగా వినయంగా 'మీరేం
అనుకోకండి. ఆవిడ పాతకాలం మనిషి.
వాళ్ళందరి బదులూ నేను క్షమార్పణలు
కోరుతాను' అంటుంటే కరుణాకరం
ఎండలో పెట్టిన ఐస్‌క్రీమ్‌లా కరిగి


పాత తరహా
వైద్యాలెందుకు
మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'
బాధను ఎంతో త్వరగా
తగ్గించేటప్పుడు.

ఆయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్ళలూ–ఇవన్నీ పాత తరహావి. అవి పని చెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సివస్తుంది. ఏమాత్రం తలనొప్పి గాని, ఇతర నొప్పులు గాని కనిపించగానే మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' తీసుకుంటాను. అంతే! నొప్పి చిటికెలో తగ్గిపోతుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. 'మైక్రోఫైన్డ్' అంటే ప్రతి 'ఆస్ప్రో' బిళ్ల 150 మిలియన్ల అతి సూక్ష్మమైన అణువులను కలిగి ఉండటం. ఈ అణువులు అతి త్వరగా కరుగుతాయి, ఇముడుతాయి, అంత త్వరగానూ నొప్పిని తగ్గిస్తాయి. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' మామూలు బిళ్లలకంటె రెట్టింపు త్వరగా పనిచేస్తుంది.

అనవసరంగా బాధను అనుభవించకండి–మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను తీసుకోండి.

మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను–
నొప్పి · తలనొప్పి · ఫ్లూ · ఒళ్లు
నొప్పులు · జలుబు · కీళ్లనొప్పులు ·
గొంతునొప్పి · పంటినొప్పులకి
వాడండి.

**మోతాదు:** పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహాననుసరించి వేసికొనవలెను.




**నెమ్మదిగా నివారించును**
బిళ్లలోని పెద్ద అణువులు నెమ్మదిగా ఇముడుతాయి. నొప్పి తగ్గటానికి చాలాసేపు పడుతుంది. కనుక అంతసేపూ మీరు బాధ పడాల్సి వస్తుంది.




**శీఘ్రముగా నివారించును**
బిళ్లలోని చిన్న అణువులు త్వరగా ఇముడుతాయి. బాధామూలమును త్వరగా చేరుకుంటాయి. కనుక త్వరగా నొప్పిని తగ్గిస్తాయి.




A.G.49 (S) TL

నొప్పిని *అతిశీఘ్రంగా*
తొలగించడానికి 'ఆస్ప్రో'
మాత్రమే మైక్రోఫైన్డ్
చేయబడినది.

నికోలస్ (N) తయారీ

## రంగులరాట్నం



# పారమీసియం

### జువ్వలకోనేటిరావు

చెరువులోని నీళ్ళు కొన్ని తీసికొని గాజు పాత్రలో పొయ్యండి. కొద్దిగా ఎండు గడ్డితో వేరే నీళ్ళు మరిగించి, చల్లారాక ఆ సారాన్ని చెరువు నీళ్ళ పాత్రలో వేయండి. కొద్దిరోజుల్లో ఆ నీటిలోని జీవులు బాగా వృద్ధి పొందుతాయి. అయితే అవన్నీ మనకంటికి కనబడవు. సూక్ష్మదర్శిని క్రింద చూస్తే కనబడే జీవుల నిర్మాణం, కంటికి మామూలుగా కనబడే జీవుల నిర్మాణానికి ఏవిధంగానూ తీసిపోవు.

పారమీసియం ఇలాటి జీవుల్లో చాలా ప్రసిద్ధి చెందింది. పాదరక్ష ఆకారాన్ని పోలి ఉంటుందని పాదరక్షాకార జీవి అంటారు కాని ప్రక్కనుంచి చూస్తే అలా కనబడ్డా నిజానికి గుండ్రంగా చుట్టలాగా ఉంటుంది. ముందు మొండిగా వెనక కూసుగా ఉంటుంది. సూక్ష్మదర్శిని లేకుండా సూక్ష్మదృష్టితో చూస్తే చిన్న తెల్లచుక్కలాగా కనబడుతుంది. 0.3 మి.మీ. పరిమాణం దీని పొడవు. సూక్ష్మదర్శిని క్రింద కనబడే దీని నిర్మాణం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది.

దాని శరీరం మీద చిన్న చిన్న కేశాల్లాంటి సీలియములుంటాయి. ఇవి ఏటవాలు వరసల్లో ఉంటాయి. వాటి కదలిక వల్లనే పారమీసియం చాల త్వరగా బాణంలాగా ముందుకు దూసుకొని పోతుంది అది కూడా చిత్రంగా తనలో తాను తిరుగుతూ, పిస్ట్ల వలయం ఆకారంలో చుట్టుకొంటూ పోతుంది.

పారమీసియం మొత్తం శరీరం [ఏకకణజీవి] మన శరీరంలోని ఒక్క కణంతో 'సమానం' అంటారు. జీవ పదార్థంలో రెండు కేంద్రకాలు ఉంటాయి. దాని శరీరం క్రింద భాగాన ఒక గొయ్యిలాగా ఉంటుంది. దాని లోపలికి, సీలియములతో ఏర్పడిన ఒక నిర్మాణం సహాయంతో ఆహారాన్ని లోపలికి లాక్కొంటుంది. శరీరం లోపల ఆహారం ఉండలుగా ఏర్పడుతుంది. ఇలాటి ఉండలు ఒక్కొక్కటి జీవ పదార్థంలోనే ఒక క్రమ మార్గంలో చుట్టబడతాయి. ఆ సమయంలోనే జీర్ణం వగయిరా పూర్తి అయి పిప్పి బయటికి పోతుంది.

ముందు ఒకటి, వెనక ఒకటి, శరీరం లోపల రెండు సంకోచ కావకాశాలుంటాయి. ఇవి దానిశరీరంలోనికి ప్రవేశించిన నీటిని, చుట్టూ ఉన్న కొన్ని వేరె నాళాల ద్వారా సేకరించి బయటకు పంపివేస్తాయి. ఈ రెండు సంకోచ కావకాశాలు, చుట్టూ ఉన్న సహాయకావకాశాలు చాలా అందంగా ఉంటాయి

పారమీసియం పోట్లాటకు కూడా సిద్ధంగా ఉంటుంది. దాని శరీరం అంచు మొత్తం చుట్టూ కొన్ని చిన్న చిన్న గుళికల్లాగా కణావయవ విశేషాలున్నాయి. ఇవి చిన్న జీవుల మీద విషప్రయోగం చేసి చంపుతాయి.

ఇక పారమీసియం ప్రత్యుత్పత్తి ద్విధావిచ్ఛిత్తి ద్వారా జరుగుతుంది. అంటే రెండుగా—అడ్డంగా చీలిపోతుంది. ఆవిధంగా దీని సంతానం విపరీతంగా వృద్ధి పొందుతుంది. కాని ఇలా జరుగుతూ పోతే కొంత కాలానికి అలా ఉత్పత్తి అయినవన్నిటిని నిస్సత్తువ ఆవరిస్తుందనో ఏమో, రెండు పారమీసియములు కలుసుకొని వాటి కేంద్రక పదార్థాల్ని మార్పిడి చేసుకొంటాయి. ఆ తరవాత విడిపోయి తిరిగి అడ్డంగా చీలికలవుతాయి. దీనివల్ల జాతి పునరుద్దీపనం చెందుతుంది.

పరిణామంలో, లైంగిక ప్రత్యుత్పత్తికి పారమీసియంలో ఇలా జరగడం మొదటి మెట్టు అని అంటారు శాస్త్రజ్ఞులు.

## చిక్కుపడిన ...

పోతాడు. మామగార్కి సాయిలా పాయిలాగా చెప్పి ఒప్పించేటప్పటి కతని తలప్రాణం తోకకొచ్చింది. 'పచ్చి బాలింతరాలని తీసుకు పోతున్నారు జాగ్రత్త. తరువాత మీయిష్టం' సణుగుతూ సాగనంపింది రాజ్యలక్ష్మమ్మగారు. అక్కడికావిడ కొక్కత్తికే పిల్లక్షేమం పట్టినట్లూ మిగతా వాళ్ళంతా చవ్వునాబమ్మలయినట్లూను.

చంటివాడిని చూసి మురిసిపోయింది సుందరమ్మగారు. 'పసివాడి సంగతి నేను చూసుకుంటాను. నువ్వు అబ్బాయి చెప్పినట్లు వినమ్మా' అంది మెత్తగా. పై పైన వచ్చిన వత్తిడి వల్ల నైతేనేం కరుణాకరం కంఠ శోషవల్ల నైతేనేం పోస్టు గ్రాడ్యుయేటు సెంటరులో చేరింది శ్రీవాణి.

ప్రొద్దున్న తొమ్మిదింటికివెళ్ళి సాయంత్రం ఆరింటికి రావటం, బస్సుకోసం పడిగాపులుపడి నుంచోటం, వాళ్ళు చెప్పేది తనకి పస్సేమిరా వంటబట్టక పోవటం, ఏమిటో అర్థం కాలేదు శ్రీవాణికి. ఎందుకు తను చదువుతున్నట్టు. ఒక్క విషయం నిశ్చయంగా కనబడుతోంది. తను అటు చంటిపిల్లాడి పోషణ చెయ్యలేక పోతూంది. భర్త విషయం అసలు పట్టించుకోటం లేదు. మనస్సు ఇక్కడుండగా చదువుమీద ఏకాగ్రత కుదరటం లేదు.

'వేణ్ణీళ్ళు తోడాను. రండి. స్నానం చేద్దురుగాని. ఆఫీసుకి టయిమవుతున్నట్లుంది' అంది శ్రీవాణి గడ్డం చేసుకుంటున్న కరుణాకరంతో. 'వాణీ! ఇవ్వాళ కాలేజీ లేదా?' సబ్బు నురగలో అతని మొహం చూస్తే నవ్వొచ్చింది శ్రీవాణికి. సమాధానం చెప్పకుండా ఉయ్యాల దగ్గర కెళ్ళి చంటివాడికి పౌడరు రాస్తున్న శ్రీవాణిలో క్రొత్త ఉత్సాహం కనబడింది. బాత్ రూం పొగలో నిండిపోయింది. నీళ్ళ కాగు కింద దేదీప్యమానంగా మండిపోతున్న కాలేజీ పుస్తకాలు వెక్కిరిస్తున్నట్లు కరుణాకరం వేపు చూశాయి. 'భలేవాళ్ళు ఈ ఆడవాళ్ళు, చెప్పే దొకటి. చేసే దొకటి' ఆలోచిస్తూ సల సలా కాగుతున్న నీళ్ళు దిమ్మరించుకున్న కరుణాకరం వళ్ళు చుర్రుమంది.